సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,3 ఏప్రిల్ 2024


# 14 వరకు కొత్త ఓటర్ల నమోదు

## - ఆర్వో జే.వెంకటరావు వెల్లడి - రాజకీయ పార్టీలతో సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కొత్త ఓటర్ల నమోదుకు ఏప్రిల్ 14వ తేదీ వరకు అవకాశం ఉందని కాకినాడ కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు వెల్లడించారు. ఫారం-6 ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, ఆయా సచివాలయాల్లోగానీ నూతన ఓట్లను నమోదు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన ప్రగతిని ఆయన ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ నిర్ణీత ప్రొఫార్మలా ఓటర్ల దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నదే ఎన్నికల కమిషన్ లక్ష్యమని చెప్పారు. అలాగే ఒక చోట నుంచి మరోచోటికి ఓటర్లను మార్చుకోవడం వంటి మార్పులు, చేర్పులను ఫారం-8 ద్వారా నమోదు చేసుకోవచ్చునని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులను కూడా ఓటర్ల తుది జాబితాలో ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ప్రధానంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్‌సీపీ), తుమ్మల రమేష్ (టీడీపీ), అప్పారావు (బీఎస్పీ), పలివెల వీరబాబు (సీపీఐ), డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, తహసీల్దార్ దొర, ఎలక్షన్ డిటి సీతాపతిరావు, డీసీపీ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ధాన్యపు గింజనూ కొనడం జరుగుతుంది

## -కలెక్టర్ మాధవీలత




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది రబి సీజన్లో రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజకు మద్దతు ధరను అందించి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లాలో 229 ఆర్ బి కే కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, సబ్ కలెక్టర్ ఆశు తోష్ శ్రీ వాత్సవ్‌లతో కలిసిధాన్యంకొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.కె.మాధవీలకు మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్లో రైతు పండించిన ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు జిల్లాలో 229 ఆర్బికే కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గత ఖరీఫ్ సీజన్లోరైతుకిఎటువంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగులను ముందుగానే ఆర్బికేల్లో ఉంచి రైతు నుంచి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రబీలో కూడా సీజన్ కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ ఇప్పటికే పూర్తయినందున,అధికారులు అప్రమత్తతో 229 ఆర్బికే కేంద్రాల్లో ముందుగానే గన్ని బ్యాగులను ఉంచుకొని రైతు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించి మిల్లర్లకు పంపించాలని ఆదేశించారు. హార్వెస్టింగ్‌కి వారం రోజులు ముందుగానే షెడ్యూల్ నిర్ణయించి, హమాలీలను ఏర్పాటు చేసి, వాహనాలకు సంబంధించి జియో టాకింగ్ చేయడంపూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నూరు శాతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందే విధంగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మిల్లర్స్ ఎక్కడ రైతులను ఇబ్బంది పెట్టకుండా తేమ శాతాన్ని బట్టి సకాలంలో ధాన్యాన్ని తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ, షెడ్యూల్ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. రైతు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సకాలంలో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ , ఆర్డీవో , తాసిల్దార్ కార్యాలయాల్లో ఫోన్ నెంబర్లతో సహా కంట్రోల్ రూం లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రబీ లో రైతు పండించిన ధాన్యానికి పూర్తి ద్వారా అందించి వారికి అండగా ఉంటూ మరోసారి కల్పించడం జరుగుతుందని కలెక్టర్ మాధవీలకు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 229 కొనుగోలు కేంద్రాల ద్వారా 3 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు.జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో రవి సీజన్ కు సంబంధించి నేటి నుంచి తొలి విడతలో ఆరు మండలాల్లో 87 పిపిసి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఏప్రిల్ 5వ తేదీన మరో ఆరు మండలాల్లోనూ 55.ఏప్రిల్ 9వ తేదీన మిగిలిన 87కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. రబి సీజన్ కు సంబంధించి జిల్లాలో ప్రథమంగా కాపవరం గ్రామంలో ఈరోజు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకుని వొచ్చినట్లు తెలిపారు. జిల్లాలో గత నాలుగు సీజన్ లలో రైతు నుంచి పారదర్శకంగా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల మార్గదర్శకాలు, సూచనల మేరకు గన్నిబ్యాగుల సరఫరా, వాహనాల జిపిఎస్ ట్రాకింగ్, బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులతో అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడం జరిగిందన్నారు. అదే తరహాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత రబీ సీజన్లో రైతు నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ స్పష్టం చేశారు. కొవ్వూరు డివిజన్ పరిధిలో 134 కోనుగోలు కేంద్రాల ద్వారా 2, 09,627 ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, డిఎమ్ పౌర సరఫరాల టి.రాధిక, సొసైటీ సెక్రటరీ, తాహసిల్దార్, వ్యవసాయ, మార్కెటింగ్, సచివాలయ , తదితర శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎ.శ్యామ్ ప్రసాద్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎ.శ్యామ్ ప్రసాద్ సిద్ధాంత వ్యాసం "మెకానికల్ పెర్ఫార్మెన్స్ డీగ్రెడేషన్ అండ్ లైఫ్ ఎస్టిమేషన్ ఆఫ్ నైట్రైల్ బ్యూటాడీన్ రబ్బర్ విత్ టైమ్ అండ్ టెంపరేచర్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఎ.శ్యామ్ ప్రసాద్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.డి.లింగరాజు మరియు విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.సిహెచ్.నాగరాజు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## లక్ష్య సాధనలో విద్యా ప్రగతి - డాక్టర్ జానకి



కాకినాడ, మేజర్ న్యూస్ : చిన్నతనం నుండే పిల్లలను సరియైన శిక్షణలో పెంచిన ఎడల ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు వీలు ఉంటుందని జానకి నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ పైడా జానకి అన్నారు. ప్రగతి పబ్లిక్ స్కూల్ లో యూకేజీ గ్రాడ్యుయేషన్ డే మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ పైడా జానకి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం చిన్నారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ప్రగతి విద్యాసంస్థలను ఆమె కొనియాడారు. పిల్లలు పట్ల పేరెంట్స్ కి ఎంత బాధ్యత ఉందో అంతా బాధ్యతను ప్రగతి యాజమాన్యం తీసుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రగతి విద్యాసంస్థల అధినేత ఎన్ పూర్ణ చందర్రావు శ్రద్ధ అభినందనీయమని అన్నారు.

ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఎన్.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి కరీకులంలో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించారు.పిల్లలకుహ్యాండ్ రైటింగ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడానికి అవసరమైన చర్యలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు.చేతి వ్రాతతో పిల్లలు మరింతగా అభివృద్ధిలోకి రాగలన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ కేజీ నుండి చేతి వ్రాతపై పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఉన్నట్లు అన్ని అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని వివరించారు. అందుకు వీలుగా పాఠ్యపుస్తకాలను కూడా ప్రవేశ పెడుతున్నామని చెప్పారు.

ప్రగతి విద్యాసంస్థల పట్ల పేరెంట్స్ ఉన్న అభిమానాన్ని మరియు నమ్మకాన్ని మరింతగా పెంచే విధంగా విద్యా బోధనలలో ప్రత్యేకత తీసుకుంటామని, అందుకు అనుగుణంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి మరియు ఎన్.శిరీషతో పాటు చిన్నారుల పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లలందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వినూత్న రీతిలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలందరూ గ్రాడ్యుయేషన్ డ్రెస్ వేసుకొని ఒకటో క్లాసుకు అర్హత సాధించినట్లు పట్టాలను పొందుతున్న దృశ్యం కమనీయం.

## ఉమ్మడి అభ్యర్థిని గెలిపించేందుకు కలిసికట్టుగా పనిచేయాలి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ పి.గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గిడుగు సత్యనారాయణ లను గెలిపించేందుకు ఉమ్మడి పార్టీల కార్యకర్తల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక వెంకటరాజు ఆయిల్ మిల్ ఆవరణలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి మాట్లాడుతూ అమలాపురం పార్లమెంటరీ నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గిడుగు సత్యనారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. అనంతరం గ్రామాల వారీగా తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల గ్రామ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థులైన అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి గెలుపు సత్యనారాయణ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల మండల శాఖ అధ్యక్షులు, కార్యదర్శి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పర్యటనకు బ్రేక్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ అధికారులు ప్రతిపక్షాల ప్రచారానికి ఆటంకాలు కలిపిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన శనివారం ప్రారంభమైంది. అప్పటినుంచి ఏదో విధమైన ఆటంకం కలిగించారు. శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత మాత్రమే రెండు గంటలు వారాహికి అనుమతించారు. తర్వాత రోజు నుంచి మంగళవారం చివరి రోజు కార్యక్రమం వరకు వారాహి పార్కింగ్ ప్రదేశానికి మాత్రమే పరిమితమైంది. మంగళవారం కూడా ఆయన యూ.కొత్తపల్లిలో పర్యటనకు అధికారులు బ్రేక్ వేశారు.

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మంగళవారం యు కొత్తపల్లి మండలంలో పర్యటించారు. తొలుత పొన్నాడలో బషీర్ బీబీ దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బషీర్ బీబీని దర్శించుకున్నారు. అనంతరం మూలపేట, అమీనాబాద్, ఉప్పాడ మీదగా కొత్తపల్లి సురక్ష ప్యాలస్ కు చేరుకున్నారు. సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాసరావు మహిళలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశానికి అనుమతులు లేవని ఎన్నికల రిటర్న్ అధికారి ఎంపీడీవో కలిసి పవన్ కళ్యాణ్ తో మాట్లాడారు. సమావేశానికి హాజరైన మహిళలతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అన్ని అనుమతులతో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలపై ఆరా తీస్తానన్నారు. పిఠాపురం నియోజవర్గం స్వస్థలంగా చేసుకుంటానని మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కేవలం ఐదు నిమిషాలు మాట్లాడి ఎన్నికల అధికారుల సూచనలను పాటిస్తూ ఆయన అక్కడి నుంచి తిరిగి వెళ్ళిపోయారు. దీంతో మహిళలు తీవ్ర సంతృప్తికి గురయ్యారు. అధికారుల తీరుపై మండిపడ్డారు.







## పిఠాపురం నియోజకవర్గం

# స్వస్థలంగా మార్చుకుంటా

## - జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** మంగళవారం ఉదయం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొత్తపెల్లి మండలం పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం కొత్తపల్లి సురక్ష ప్యాలస్ నందు సురక్ష మల్టీ స్పెషాలిటీ అధినేత జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. అయితే అనుమతులు లేవని కార్యక్రమం అర్ధాంతంగా నిలిచిపోయింది.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మంగళవారం యు.కొత్తపల్లి మండలంలో పర్యటించారు. తొలుత పొన్నాడలో బషీర్ బీబీ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూలపేట, అమీనాబాద్, ఉప్పాడ మీదగా కొత్తపల్లి సురక్ష ప్యాలస్ కు చేరుకున్నారు. సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాసరావు మహిళలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.అయితే ఈ సమావేశానికి అనుమతులు లేవని ఎన్నికల రిటర్న్ అధికారి, ఎంపీడీవో కలిసి పవన్ కళ్యాణ్‌తో మాట్లాడారు. సమావేశానికి హాజరైన మహిళలతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అన్ని అనుమతులతో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి, మీ సమస్యలపై ఆరా తీస్తానన్నారు. పిఠాపురం నియోజవర్గం స్వస్థలంగా తీసుకుంటానని, మీకు అందుబాటులో ఉంటానని, ఐదు నిమిషాలు మాట్లాడి తిరిగి వెళ్ళిపోయారు. అనంతరం జ్యోతుల శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ వాళ్ళఅమ్మ కలిసి ఉన్న చిత్రపటాన్ని ఓపెన్ చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి బాబు, జ్యోతుల శ్రీనివాస్, జ్యోతుల సుబ్బారావు, గంధం గంగ బాబు, దొడ్డి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, తికిటి పండు తదితరులు పాల్గొన్నారు.

# సహాయం చేసిన వారితోనే సహవాసం చేస్తాం

## - బిషప్. రెవ.డా.డేనియేల్ పాల్



రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గ ఐక్య క్రైస్తవ నాయకులు సమావేశం రెవరెండ్ డాక్టర్ ఆర్.పి .జాషువా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిషప్ రెవరెండ్ డాక్టర్ దానియేల్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడిన క్రైస్తవులకు అన్యాయం జరుగుతోందని, ఎలక్షన్లో తమను గెలిపించాలని అన్ని పార్టీల వారు క్రైస్తవుల ఓట్లను అభ్యర్థించి గెలిచిన పిదప మొండి చెయ్యి చూపిస్తున్నారని, కావున ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ వారైతే క్రైస్తవులకు ఉత్తుత్తి హామీలు ఇవ్వడం కాకుండా ప్రత్యక్షంగా క్రైస్తవుల సమస్యలు పరిష్కరించిన వారికి మాత్రమే ఓటు వేస్తామని వారు తీర్మానించారు. ఏ పార్టీ వారైతే మా సమస్యలు పరిష్కరిస్తారో వారితోనే మా సహవాసం అని క్రైస్తవ సోదరులు తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మూడు ఫంక్షన్ హాలులు, మూడు మండలాల్లో మూడు సమాధుల తోటలు ఏర్పాటు చేయాలని, క్రైస్తవ సభలు సమావేశాలుకు ప్రభుత్వ అనుమతుల విషయంలో సులువైన పరిష్కారం కొరకు ప్రయత్నించుట, క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో పోరాడుటకు ఒక ప్రత్యేకమైన ఫోర్స్ ఏర్పాటు చేయుట, చర్చి నిర్మాణాల విషయంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించాలని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ వి.జాన్ బెన్నీ, రెవరెండ్ డాక్టర్ టి.భూషణం, రెవరెండ్ డాక్టర్ వై.బెన్ని బాబు, కే.సమర్పణ రావు, స్టీఫెన్ కుమార్, ప్రభు కుమార్ భోగేష్, జీవన్ ప్రసాద్, యేసు రాజు, జాన్ పీటర్, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జెఎన్టీయుకె విసి ప్రసాదరాజు



కాకినాడ, మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జె.నివాస్, ఐఏఎస్‌ని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని సాంకేతిక విద్యలోను, పోటీ పరీక్షలలో జెఎన్‌టియుకె యూనివర్శిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభినందించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జెఎన్‌టియుకెలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జెఎన్‌టియుకె యూనివర్శిటీలోని స్ట్రాంగ్ రూమ్‌లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంక్యుబేషన్ సెంటర్ అకడమిక్ అడ్వయిజర్ ప్రొ.జెవిఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.నాగరాజ కుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎన్.నాగరాజ కుమార్ సిద్ధాంత వ్యాసం "మల్టీమోడల్ మెడికల్ ఇమేజ్ ఫ్యూజన్ యూజింగ్ మెటాహ్యూరిస్టిక్ అప్రోచస్ ఫర్ ఇంప్రూవింగ్ క్వాలిటీ ఆఫ్ మెడికల్ ఇమేజస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎన్.నాగరాజ కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈవిభాగంరిటైర్డ్‌ప్రొఫెసర్ డా.కె.సత్య ప్రసాద్ మరియు నంద్యాలలోని రాజీవ్‌గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (ఆర్‌జిఎంసిఇటి) ప్రిన్సిపాల్ డా.టి.జయచంద్ర ప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## డ్రంక్&డ్రైవ్‌పై 7 కేసులు నమోదు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మద్యం తాగి వాహనాలు నడుపుతూ పలువురు ప్రమాదాలకు కారణమవుతున్న సంఘటనలను తగ్గించేందుకు పోలీసులు ఎక్కడికక్కడ డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, మద్యంతాగివాహనాలునడపవద్దంటూ హెచ్చరిస్తున్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఉత్తర్వులను అనుసరించి రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలనే ఉద్దేశ్యంతో కాకినాడ ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించి 7 డ్రంక్ & డ్రైవ్ కేసులను నమోదు చేసారు. ఈ కేసులలో ట్రాఫిక్ 1 పిఎస్ పరిధిలో 3, ట్రాఫిక్ 2 పిఎస్ పరిధిలో 4 కేసులు నమోదయ్యాయి. 3వ ఎజెఎఫ్‌సిఎం కోర్టులో ఈ డ్రంక్&డ్రైవ్‌కేసులకుశిక్ష విధించారు. ఈ ఏడుగురిలో ఇద్దరికి 2రోజుల చొప్పున,ఒకరికి6రోజుల చొప్పున మొత్తం ముగ్గురికి జైలుశిక్ష మరియు నలుగురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
బుధవారం
3 ఏప్రిల్ 2024


## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదానం భవన నిర్మాణానికి మంగళవారం అంకంపాలెం గ్రామానికి చెందిన కరుటూరి పానకాలు కృష్ణవేణి దంపతులు రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ప్రజాగళం సభను విజయవంతం చేయాలి

– టీడీపీ అధ్యక్షుడు వెంకట్ రాజు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం చేపట్టనున్న ప్రజాగళం సభను విజయవంతం చేయాలని ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్రేయపురంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ అక్రమాలతో ప్రజలు విసుగెత్తిపోయారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దంక మోగించడం ఖాయమని అన్నారు. రావులపాలెం కెనాల్ రోడ్‌లో చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండల పరిధిలోని 17 గ్రామాల నుంచి టీడీపీ, జెనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# వైసీపీ పాలనలో మరుగున పడ్డ కాకినాడ నగర అభివృద్ధి - కొండబాబు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైసీపీ ఐదేళ్ల పాలనతో కాకినాడ నగర అభివృద్ధి మరుగునపడిందని,వైసిపి అరాచక పాలనతో రాతియుగంలోకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణయుగం వైపు నడిపించేందుకే చంద్రబాబు పవన్‌కళ్యాణ్ సారధ్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఏర్పడిందని కాకినాడసిటీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వనమాడి కొండబాబు మంగళవారం స్థానిక 21వ డివిజన్ నందు పర్యటించి తెలుగుదేశం కూటమి అందించు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలు స్థానిక ప్రజలకు అందజేసి ఓటును అభ్యర్థించారు.స్థానిక నాయకులు మజ్జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కొండబాబు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపిపాలకులకుదోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదని, వైసీపీపాలనలో మరుగున పడిన అభివృద్ధిని పరుగులు పెట్టాలంటే చంద్రబాబు పాలన అవసరమని అందుకోసం తెలుగుదేశం జనసేనబిజెపి కూటమికి ప్రజలంతా అండగా నిలుస్తున్నారని, విభజిత ఆంధ్రాను అభివృద్ధిలో పరుగులు పెట్టించి రాజధాని అమరావతితో ఇతర రాష్ట్రాలు మనవైపు చూసేలా చంద్రబాబు చేస్తే, జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనతో గంజాయి, డ్రగ్ వంటి మత్తు పదార్థాలకు ఆంధ్రాను రాజధానిగా చేసి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేశాడని, జగన్‌పాలనలో భద్రత లేని మహిళలకు తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే మహిళల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే తెలుగుదేశం కూటమి అధికారం చేపట్టవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పసగాడుగుల శేషగిరిరావు, బాడి ప్రకాష్, సయ్యద్ అలీ,తాడిచర్ల వెంకటేశ్వరరావు, వెలమ దుర్గా ప్రసాద్, ఇమంది చంద్రరావు, ఇమామ్ సోహెల్, ముప్పిడి రమణ, సూర్యనారాయణ, మజ్జి దుర్గాప్రసాద్, ఎస్.కె. రబ్బాని, కామేశ్వరరావు, నాగేంద్ర, జెట్టి సాయి, జెట్టి మురళి, ఇమంది బాబి, ఆయిషా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫించనులు ఇంటి వద్దనే ఇవ్వాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఫించనులు ఇంటి వద్దనే ఇవ్వాలని ఫించన్ దారులకు ప్రతీ నెల ఇచ్చినట్టే ఈ నెల కూడా ప్రతీ ఇంటికి వెళ్లి ఫించన్ లు అందచేయాలని కోరుతూ సామర్లకోటలో టీడీపీ, జనసేన నాయకులు మున్సిపల్ కమిషనర్ రామారావు కు..ఎంపీడీఓ. శ్యామ్ సుందర్‌కు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షులు అడబాల కుమార స్వామి మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు వాలంటీర్లతో ఫించన్ పంపిణీ నిలిపివేశారని అయితే ప్రత్యామ్నయంగా సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతీ ఇంటికి వెళ్లి ఫించన్ దారులకు సొమ్ములు అందచేయాలని కోరారు. ఫించన్ దారులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ కౌన్సిలర్లు బలుసు వాసు, గొర్రెల జయలక్ష్మీ, కంటే బాబు, తాతపూడి కృష్ణబాబు, బడుగు శ్రీకాంత్, కురుకూరి సోమేశ్వర రావు, కాళ్ళ రవీంద్ర, శెట్టిబత్తుల దుర్గ, గోలీ సత్యనారాయణ, జనసేన నాయకులు సరోజ వాసు, మంచెం సాయి, తుమ్మల ప్రసాద్, తోటకూర శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## ఓటు వేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు

-తహసీల్దార్ &

ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూజ్ :** ఓటు వేయడం రాజ్యాంగం కల్పించిన హక్కుని, తహశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలియజేశారు. మంగళవారం వడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని బి.సి.కాలనీ, ఉమ్మడి వరం తదితరులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,ఓటుహక్కు రాజ్యాంగలో మీకు కల్పించిన బలమైన విధి విధానాలు కలిగిన ఆయుధంలాంటిదని,అందరూ తుచ్ఛతప్పకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళా పోలింగ్ బూత్లో ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు.ఈ అవేర్నె ప్రోగ్రామ్లో సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్య,ఆర్.ఐ. రామకృష్ణ, ఉమ్మడివరం,బి.సి.కాలనీ

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

-ఎస్సై కె.నాగరాజు



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వాహనదారులు ఎవ్వరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని వరరామచంద్రాపురం ఎస్సై కె నాగరాజు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజపేట, మూడురోడ్ల సర్కిల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, బండి ఇన్సూరెన్స్, బండి వివరాలు కలిగి ఉండాలని సూచించారు. టూ వీలర్‌పై ముగ్గురువ్యక్తులు కలిగి ఉంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరానికి మించి ఓవర్ స్పీడ్ నడిపినా.. ! వాహనం ఏదైనా కేసులు తప్పనిసరిగా నమోదు చేస్తామన్నారు. వాహన తనిఖీ నిర్వహించి కాగితాలు పరిశీలించారు. నగదు రూపేణా వాహనాల్లో డబ్బు కలిగిఉన్నా వాటికి సంబంధించి వివరాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ వాహనాలు తనిఖీ కార్యక్రమంలో ఏఎస్సై రాధాకృష్ణ, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఆడబిడ్డ.. మన్యంబిడ్డ..

-ఎర్రని ఎండలో వ్యాపారం

-ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపు



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ఆడబిడ్డ, సంతలో వ్యాపారం వీరనారీలా కుటుంబాన్ని పోషించుకుంటుంది. ప్రభుత్వం ఆదుకుంటుందో లేదో తెలియదు కానీ..! ఎప్పటికైనా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తుంది. ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని పట్టుదలతో ఫ్యాన్సీ వ్యాపారం చేస్తూ పట్టణాలకు తీసిపోని విధంగా, ఫ్యాన్సీ వస్తువులు అమ్ముతూ కొత్తధనానికి శ్రీకారం చుట్టింది. తక్కువ ధరలు ఎక్కువనాణ్యత ప్రతిబింబించే విధంగా పురుషులకు తీసిపోని విధంగా వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తోటపల్లి నివాసి కానీ వ్యాపారం చింతూరు, డివిజన్ లోని అన్నీ సంతలో వ్యాపారం విస్తరణ చేసింది ప్రతీవారం ఎండా,వానా,చలి, కాలం ఏదైనా ఆమె టార్గెట్ వ్యాపారం. స్తోమత లేక స్థిరమైన వ్యాపారం చేయలేక పోతున్నానని ప్రభుత్వం ఆదుకుంటే స్థిరంగా వ్యాపారం చేసి కుటుంబాన్ని పోషించుకుంటానని మేజర్ న్యూస్ కు విన్నవించింది. ప్రభుత్వ సహాయం చేస్తుందా..!ఆదరించి ఆదుకుంటుందా..!ఇలాంటి పరిస్థితుల్లో మహిళల పట్ల సానుకూలత చూపించి ఆదుకోవాలని కోరుకుందాం. చిరు వ్యాపారి అందులో మహిళ ప్రభుత్వం ఆదుకోవాలని ఆశిద్దాం.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-వైయస్సార్సీపి ఇంచార్జ్ తలారి వెంకట్రావులు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావు, కొవ్వూరు వైయస్సార్సీపి ఇంచార్జ్ తలారి వెంకట్రావులు అన్నారు. మంగళవారం నుండి స్థానిక గామన్ ఇండియా బ్రిడ్జి వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి బహుజన చక్రవర్తిగా పాపన్న గౌడ్ పేరుగాంచారని అన్నారు. 16వ శతాబ్దంలో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి సుల్తాన్ తో పోరాడిన మొట్టమొదటి వ్యక్తి పాపన్న గౌడ్ అన్నారు. 30 సంవత్సరాల పోరాటం తర్వాత గోల్కొండ కోటను నిర్మించిన వ్యక్తి ఆయనని తెలిపారు. పాపన్న గౌడ్ ను గౌడ సంఘాలు యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యేలు రాజ్యాధికారం దిశగా పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి బీసీలకు పెద్దపీట వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మట్టా వీరబాబు, వీరవల్లి శివ,తగరం సురేష్, పడాల దుర్గాప్రసాద్, మట్టా వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటి మాదిరిగానే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేయాలి

-కమీషన్‌కు వినతి పత్రం అందచేసిన మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ మాజీ కార్పొరేటర్లు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** పెన్షన్‌పై ఆధారపడిన అర్హులకు ప్రతి నెలా మాదిరిగానే ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కోరారు. ఈ మేరకు నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లతో కలిసి నగర పాలక సంస్థ ఏడీసీ సత్యవేణికి వినతి పత్రం అందచేశారు. కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఏడీసీ సత్యవేణికి వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వింతంతువులకు ఇచ్చే పెన్షన్లకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అడ్డు చెప్పదని, వారికి ప్రతి నెలా మాదిరిగానే ఇంటింటికీ వెళ్లి సచివాలయం సిబ్బందితో పెన్షన్లు పంపిణీ చేయించేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. దీనిపై స్పందించిన ఏడీసీ సత్యవేణి మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేసేందుకు ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాజీ కార్పొరేటర్లు కొయ్యల రమణ, యిన్నమూరి రాంబాబు, మాటూరి రంగారావు, కొరిమిల్లి విజయశేఖర్, కడలి రామకృష్ణ, తంగెళ్ళ బాబీ, కురగంటి సతీష్, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగుకుమారి, సింహా నాగమణి, రెడ్డి పార్వతి, రేలంగి శ్రీదేవి, టీడీపీ నగర కమిటీ కోశాధికారి శెట్టి జగదీష్, నాయకులు కరగాని వేణు, మంత్రమూర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో పలువురి చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్థానిక పల్లే పేటకు సామర్లకోట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కర్రి కోటారి మరియు పాతబత్తుల సత్యనారాయణ, వీరభద్రరావు, పంతాడ సత్తిబాబు తదితరులు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే ద్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ, మన్యం చంద్రరావు, మర్రి శేషారావు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## చెయ్యేరులో 100 మంది వైయస్సార్సీపీ నుండి టీడీపీలో చేరిక



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామం నుండి వైఎస్ఆర్‌సిపి పార్టీలో విసుగు చెంది సుమారు 100 మంది వైఎస్ఆర్‌సిపి పార్టీని వదిలి ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), నడింపల్లి సుబ్బరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరినవారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రికా ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయుచున్న దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను అఖండ మెజారిటితో గెలిపించుకుంటాం అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) మాట్లాడుతూ మీ చెయ్యేరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం అని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో వడ్డీ శ్రీనివాసరావు, కుమ్మరి శ్రీనివాసరావు, జనిపెల్ల శ్రీను, ముడిదుడ్డి ప్రకాష్ రావు, మట్టపర్తి శివ, కావూరి సాయిబాబు, మాకే నాగరాజు, జల్లి రాజశేఖర్, కటారి ప్రదీప్, కటారి చరణ్, కటారి ప్రవీణ్, మొల్లేటి లక్ష్మణ్, ముడిదుడ్డి యేసు, సఖిల రాంబాబు, గుత్తల సత్యనారాయణ, గుత్తల దుర్గారావు, కూరటి నాగరాజు, వడ్డి సత్తిబాబు, వడ్డి నారాయణరావు, వడ్డి సత్యనారాయణ, కుంకి సుబ్బన్న, వడ్డీ ఆనందరావు, ముడిదొడ్డి ప్రకాశరావు, పచ్చిమాల పుల్లయ్య, పందిరి వీర వెంకట సత్యనారాయణ, గుత్తాల పుల్లయ్య, గుత్తాల శ్రీను, గంటి ప్రసాద్, గంటి నరేంద్ర, పండు కృష్ణ, పండు అచ్చిబాబు, పండు శ్రీను, గంటి లక్ష్మణ్, గుంట్రు సుదర్శన్ బాబు, గుంట్రు సన్నిబాబు, పండు రామకృష్ణ, కట్ట నాగేశ్వరరావు, ముషిని శ్రీనివాసరావు, కటారి సూర్యనారాయణ, కొల్లి వెంకటేశ్వరరావు, సవరపు రాజు, జొన్నాడ వెంకటేశ్వర్లు, రాయి అనిల్, తొత్తరమూడి సంతోష్, బొక్క సత్తిబాబు, మట్టపర్తి సత్యనారాయణ, బడుగు వెంకటేష్, గుదే శ్రీనివాసరావు, దర్శిపాటి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరావు, గుత్తుల సాయి, చెల్లి అశోక్, నడింపల్లి సుబ్బరాజు, ఇసుకపట్ల వెంకటేశ్వరావు, సుధా బాబురావు, ఆకాశం శ్రీనివాస్, చెల్లి సురేష్, విత్తనాల వెంకటరమణ, వెంట్రు సుధీర్, గిడ్డి చంటిబాబు, సత్తాల ప్రసాద్, జొన్నాడ రాజారావు, త్సవటపల్లి నాగేంద్ర, సలాది నానాజీ, నంద్యాల వెంకన్నబాబు, నామా వేర్రిబాబు, నంద్యాల బాబీ, ఉచ్చుల నారాయణ, గుత్తుల బుజ్జి, పెయ్యల ముత్యాలరావు, గాలిపల్లి శ్రీనివాస్, కాసి నరేష్ బాబు, గిడ్డి ప్రసాద్, దాట్ల పవన్, మంతెన శ్రీనివాసరాజు, దాట్ల పృథ్వి రాజు, భూల శ్రీనివాస్, దార్ల వీరబాబు, బాలు యాదవ్, షేక్ ఇఫ్తార్, విత్తనాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పది సంవత్సరములు ప్రత్యేక హెూదా

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా గౌతమ్



**పి. గన్నవరం, మేజర్ న్యూస్ :** 2019 ఎన్నికల సమయంలో 25 ఎంపీలు వైకాపా నుండి గెలిస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తానని చెప్పిన సీఎం జగన్ అధికారులకు వచ్చిన తరువాత ప్రత్యేక హెూదా సాధించడం మానేసి కేంద్రంలోని బిజెపితో రహస్య స్నేహాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన సీఎం జగన్ కు 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా గౌతం అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో పి. గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వంటెద్దు బాబీ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమావేశంలో . గౌతమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదా కల్పిస్తామని, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, పేదపేద మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామని, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని హామీలు ఇచ్చారు. వైకాపా ప్రభుత్వం కేవలం మద్యంతోనే కాకుండా ఇసుక, నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని ఆయన మండిపడ్డారు.. అదేవిధంగా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తప్పనిసరిగా ప్రత్యేక హెూదా ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలన్న, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అవసరమని ఆ ప్రత్యేక హెూదా ఇవ్వడంలో భారతీయ జనతా పార్టీ, తీసుకురావడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విఫలమయ్యాయి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తుందని రానున్న ఎన్నికలలో ప్రజలందరూ దేశంలో ఇండియా కూటమి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టాల జోగేశ్వర రావు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచవరపు శివన్నారాయణ, నెల్లి వెంకటరమణ, వర్ల నాగేశ్వర రావు, ములపర్తి మోహనా రావు, అప్పరి శ్రీ రాములు, నీతిపూడి బాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పింఛన్లు పంపిణీ - కమిషనర్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో సామాజిక పింఛన్ల పంపిణీ కోసం ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్, మార్గదర్శకాల ప్రకారం పింఛను లబ్దిదారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్, కె.వి. పద్మావతి తెలిపారు. ఒక ప్రకటనలో భాగంగా ఆమె తెలుపుతూ అడ్మిన్స్ మరియు వార్డు వెల్ఫేర్ సెక్రెటరీలు,ఏప్రిల్ 3వ తేదీ నుండి సంబంధిత వార్డు సచివాలాయల్లో వార్డు కార్యదర్శిల ద్వారా సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టవలసినదిగా ఆదేశించారు.పింఛన్ల పంపిణీకి సంబంధించి క్లస్టరు వారీగా లబ్దిదారులకు సమయాన్ని కేటాయించి వార్డు కార్యదర్శిల ద్వారా పింఛన్లు పంపిణీ చేపట్టవలసినదిగా తెలుపుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యములో పింఛను లబ్దిదారులు ఎటువంటి కార్డులు అవసరం లేకుండా కేవలము ఆధార్ కార్డుతో పింఛన్లు పొందవచ్చని తెలిపారు.పురపాలక సంఘ పరిధిలో సుమారు 6200 లు పింఛన్ల పంపిణీకి సమబంధించి వార్డు సచివాలయ పరిధిలో క్లస్టరు వారీగా కార్యదర్శిలను కేటాయించడం జరిగినందున పింఛనుదారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా వార్డు సచివాలయములోనే పింఛను పొందగలరని వారికి త్రాగు నీరు మరియు ఇతర సౌఖర్యాలు కల్పించడం జరుగునని తెలిపారు.పింఛను దారులు ఆందోళన చెందవలసిన అవసరం లేకుండా నిర్దేశించిన సమయములో సచివాలయమునకు వచ్చి పింఛను పొందగలరని తెలి పారు. బెడ్ రీడేన్ పేషెంట్లకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛను అందించేందుకు చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

## 2024-25 అడ్వాన్స్ ఇంటి పన్నులపై 5% రిబేట్‌ను సద్వినియోగం చేసుకోండి

-మున్సిపల్ కమిషనర్ పద్మావతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 13,789 అసెస్మెంట్లకు గాను రూ. 6.88 కోట్లు డిమాండ్ కు గాను మార్చ్ 31 నాటికి ఇంటి పన్ను, కుళాయి పన్ను మరియు ఖాళీ స్థలం పన్ను రూ. 4.60 కోట్లు వసూలు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించిన పట్టణ ప్రజలకు పురపాలక సంఘ అధికారులకు, సచివాలయ కార్యదర్శిలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను పై వడ్డీ రాయితీని పట్టణ ప్రజలు విరివిగా సద్వినియోగం చేసుకొన్నారని,గత 3 రోజులుగా రూ.44.61 లక్షలు వసూలు జరిగినదని తెలిపారు. అలాగే రానున్న 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను అడ్వాన్సుగా ఇంటి పన్నులు మరియు ఖాళీ స్థలం పన్నుల పై 5% రిబేట్ సద్వినియోగం చేసుకొనవలసినదిగా పట్టణ ప్రజలను కోరారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
బుధవారం
3 ఏప్రిల్ 2024


# సికిల్ సెల్ వ్యాధిపై రోగులకు అవగాహన



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సికిల్ సెల్ వ్యాధిపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సికిల్ సెల్ ట్రైట్ తో వచ్చిన పిల్లలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో కౌన్సిలర్ నారే వాసు పిల్లలకు హెల్త్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ వాసు మాట్లాడుతూ పిల్లలు చాలా మంది రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో రక్తహీనత, కాళ్ళు వాపులు, నీరసం, కామెర్లు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు చాలా ఎక్కువ మంది ఉన్నారన్నారు. వారందరు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, రోగులు ఎవరైనా ఉంటే రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.

# పిసి, పి&డిటి చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు -ఆర్డీఓ సీతారామారావు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఆర్డీఓ జె.సీతారామారావు అధ్యక్షతన డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.పి.సరిత ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి, పి&డిటి) పై సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీఓ తెలుపుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు, తదితర సంబంధించిన వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అడ్వకేట్ కందుల వెంకటాచలం, సత్యరవికుమార్, ప్రభుత్వ వైద్యులు ,డా.ఎల్.అనూషరాయ్, డా.పి. సత్యవంశి,డా.నిహారిక, ఎన్జిఓ సభ్యులు పల్ల వాసవి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చెయ్యాలి

## -పొట్టిలంక చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జేసి తేజ్ భరత్ - కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు, ఓటర్ల ను ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా చూసుకోవడం లో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, చెక్ పోస్ట్ బృందాలు తనిఖీలు ముమ్మరం చెయ్యాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత ఆదేశించారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ కడియం మండలం పొట్టిలంక చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించి, కలెక్టర్‌కి సంబంధించిన వివరాలను తెలియ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు క్షేత్ర స్థాయిలో విధులను నిర్వర్తించే వివిధ నోడల్ అధికారుల పర్యవేక్షణ పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేసేందుకు వివిధ మార్గాల ద్వారా నగదు , వస్తువులు, మద్యం తదితరాలు తరలించే అవకాశం ఉందని తెలిపారు. చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలనీ పేర్కొన్నారు. నిఘా నిర్వహించడం లో నిబద్దత కలిగిఉండడం, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను ఉల్లంఘన చేసే వారిపై కేసులు నమోదు చేయలని తెలియ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చెక్ పోస్టులు వద్ద మరింత ఎక్కువగా నిఘా నిర్వహించాలనీ పేర్కొనడం జరిగింది. కోనసీమ జిల్లా నుంచి తూర్పు గోదావరి జిల్లా కి వొచ్చే పొట్టిలంక చెక్ పోస్ట్ వద్ద రికార్డులను పరిశీలించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, రాజమండ్రి రూరల్ ఆర్వో తేజ్ భరత్ తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద షిఫ్ట్ ల వారీగా విధులను నిర్వర్తించే వారు విధిగా హజరు రిజిస్టర్ లో సంతకాలు చెయ్యాలని ఆదేశించారు. ప్రతీ రోజు నిర్దేశించిన లక్ష్యాల మేరకు తనిఖీలు నిర్వహించాలని, అనుమానం కలిగిన వారిపై మరింతగా దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. వాటి వివరాలు ఎప్పటి కప్పుడు నమోదు చేయ్యలన్నారు. చెక్ పోస్ట్‌ల సిసీ కెమెరాల పనితీరు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా మీదుగా జాతీయ రహదారులు ప్రధాన మార్గాలు వెళుతూ ఉన్నాయనీ, ఆమేరకు వాహనాలు, రవాణా వ్యవస్థపై, వ్యక్తుల కదలికలపై నిఘాను మరింత ఎక్కువగా చేపట్టాలని జిల్లా ఎన్నికలఅధికారి స్పష్టం చేశారన్నారు. ఈ సందర్శన సమయంలో ఆర్వో వెంట తహసీల్దార్ బి. రమాదేవి, సిఐ-బి.తులసీధర్, డి టి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం నందు వరల్డ్ ఆటిజమ్ డే కార్యక్రమం



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందుగల భవిత కేంద్రం నందు వరల్డ్ ఆటిజం డే కార్యక్రమం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ ఆటిజం డే గురించి మాట్లాడుతూ ఈ ఆటిజం అనేది జన్యుపరంగా తల్లి గర్భస్థసమయం లో ఉన్నప్పుడు సమస్యలు రావడం వలన మరియు నెలలు నిండకుండా పిల్లల పుట్టినప్పుడు ఈ విధమైనటువంటి ఆటి జమ్ వచ్చే అవకాశం ఉందని ఈ అటిజం రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు డి. దుర్గా ప్రసాద్ రెడ్డి, ఆనందరావు, సిబ్బంది పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ బూత్ లు తనిఖీ చేసిన ఆర్డిఓ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సమస్యత్మక పోలింగ్ బూత్‌లను కొత్తపేట డివిజనల్ ఆర్డీవో జి.వి.వి. సత్యనారాయణ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఆత్రేయపురం మెర్లపాలెం, ర్యాలి పోలింగ్ బూత్ లతోపాటు ఇతర సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల వద్ద పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. సామరస్య పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా యంత్రాంగం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎలెక్టోరల్ ఆఫీసర్ మరియు రెవిన్యూ డివిజినల్ అధికారి జి.వి.వి. సత్యనారాయణ వెంట ఆత్రేయపురంరం తాహసిల్దార్ ఎం.వెంకటరామయ్య, ఎస్ఐ శ్రీనివాస్, ఆర్ఐ భవాని, మండల విద్యాశాఖ అధికారి పచ్చా సాహెబ్, ఈఓపిఆర్డి శ్రీనివాస్ గ్రామ రెవెన్యూ అధికారి జ్యోతి శ్రీనివాస్, బూత్ లెవెల్ ఆఫీసర్లు గుత్తుల గణేష్, రబ్బాని తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలి

## - కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ కోరారు. ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు కాకినాడ జిల్లా పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాలతో, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన కేంద్రాలలో కేంద్ర పోలీస్ దళాలు, సివిల్ పోలీస్ లు సంయుక్తంగా కవాతు కార్యక్రమం నిర్వహిస్తున్నారుకాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డా.కె.హనుమంతరావు ఆదేశాలతో, మంగళవారం కోరింగ పోలీసు స్టేషన్ ఎస్సై ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో కోరింగ పోలీసు స్టేషన్ పరిధిలోని గాడిమొగ గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక కోరింగ పోలీసు స్టేషన్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరింగ పోలీసు స్టేషన్ ఎస్సై ఎస్.రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె.లతా కుమారి ఆదేశాలతో, మంగళవారం అన్నవరం పోలీసు స్టేషన్ ఎస్సై వి.కిషోర్ ఆధ్వర్యంలో అన్నవరం పోలీసు స్టేషన్ పరిధి లోని శంఖవరం గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక అన్నవరం పోలీసు స్టేషన్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవరం పోలీసు స్టేషన్ ఎస్సై వి.కిషోర్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు.

# వైభవంగా గోటితో కోటి తలంబ్రాలు కార్యక్రమం -తలాటం దంపతులు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ సీతారామస్వామివారి దేవస్థానం (చిన్న భద్రాద్రి) దేవదాయ ధర్మదాయశాఖ పెద్దాపురం పట్టణం, కొత్తపేట వీధిలో వెలసియున్న (136 సంవత్సరముల చరిత్ర కలిగిన) శ్రీ సీతారామ స్వామివారి ఆలయంలో (చిన్న భద్రాద్రి 17వ తేది న బుధవారం నిర్వహించు శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవము దానిలో భాగంగా భక్తులు అందరూ విధిగా పాల్గొని, గోటితో కోటి తలంబ్రాలు కార్యక్రమము ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్దాపురం పట్టణానికి చెందిన శ్రీ గంగా హెచ్.పి.అధినేత తలాటం గంగాధర్ రావు అనంతలక్ష్మీ దంపతులు గోటితో కోటి తలంబ్రాలు కార్యక్రమానికి పెద్దాపురం పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో గల గ్రామాల్లోని ప్రజలకు పంపిణీ చేయుచున్న గోడుతో కోటి తలంబ్రాలు ప్యాకెట్లను వారి ఆర్థిక సాయంతో అందజేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వామివారికి మంచి ముత్యాలను, పట్టుబట్టలను దంపతుల చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందాలని తలాటం దంపతులు కోరారు.

# పోరాటయోధుడు సర్దార్ పాపన్న గౌడ్

## - మెర్లపాలెంలో ఘనంగా వర్ధంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకున్న పోరాటయోధుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని మెర్లపాలెం గ్రామ సర్పంచ్ మెర్ల రాము అన్నారు. మంగళవారం మెర్లపాలెం గ్రామంలోని సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు మాట్లాడుతూ ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే బహుజనులు రాజ్యాధికారం సాధిస్తారని అన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులంతా ముందుకు సాగి రాజ్యాధికారం సాదించేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపి నాయకుడు బడుగు రాము, జై గౌడ్ స్టేట్ సేన కార్యదర్శి వంకా రామకృష్ణ గౌడ్, ఆత్రేయపురం మండలం గౌడ సంఘం నాయకులు జి.నాగేంద్ర, వద్ధిపర్రు గౌడ్ సంఘం సెక్రెటరీ మార్గం శీను, మెర్లపాలెం గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన యువకులకు వాలీబాల్ కిట్‌లు అందచేసిన డొంకరాయి ఎస్సై శివకుమార్



**చింతూరు,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, రంపచోడవరం ఓఎస్డీ కేవీ మహేశ్వర రెడ్డి, చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా, చింతూరు సీఐ గజేంద్ర కుమార్ ఆదేశాలతో డొంకరాయి ఎస్సై శివ కుమార్ వై.రామవరం మండలం బొడ్డగండి గ్రామ పంచాయితీలోని పులికొండ గ్రామంలో ఎన్నికలపై అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ పులికొండ గ్రామస్తులతో మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని కోరారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దని సూచించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకావాలని సూచించారు. యువత గంజాయి, సారా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా వుండాలని, యువత కష్టపడి పనిచేయాలని, బాగా చదువుకొని ప్రయోజకులై తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పులికొండ యువకులకు వాలీబాల్ కిట్ అందించారు.

అనంతరం బొడ్డగండి, నాగలోవ, కల్లెపుగోంది గ్రామాల యువకులతో పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించి, గ్రామాల్లో పరిస్థితులు తెలుసుకున్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బొడ్డగండి పైన ఉన్న 12 గ్రామాల ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఏదైనా అవసరం ఉంటే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. అనంతరం బొడ్డగండి, నాగలోవ, కల్లెపుగోంది గ్రామాల యువకులకు వాలీబాల్ కిట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ పోసయ్యా , కన్నప్ప రెడ్డి, గంగరాజులు పాల్గొన్నారు.

# క్లాప్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురంలో స్థానిక కట్టమూరుపుంత, రెవ. డా. పురుషోత్తం దాస్ లంక కల్వరి మిరాకల్ చర్చ్ నందు జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు ను, మంగళవారం బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ. డా. జి. ఆర్. ఇమ్మానియేల్ రాజ్ కుమారుడు పాస్టర్. జి. జాన్ మోజెస్ దాస్ ప్రార్ధన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డా. విజయలక్ష్మి వారి స్టాఫ్ తో వచ్చి, బి. పి. షుగర్, స్త్రీల సమస్యలు, మొదలగు సమస్య లు చూసి, ఉచితంగా మందులు అందజేశారు. బిషప్. డా. సి బి.ఐ . సుకుమార్, రెవ. కె. రాజారావు, రెవ. డా.డి.పి.రావు, రెవ.వి.ఎస్. శేఖర్, రెవ. జిల్లా. జె విల్సన్,రెవ.కె.జిమ్స్, రెవ.చందు స్టీఫెన్,బ్రదర్. కె. విజయకుమార్, శ్రీ విజయలక్ష్మి హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు. 112 మంది కి మందులు ఇవ్వడం జరిగింది.

# ఈ నెల ఏడో తేదీ నుండి శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు

## -జాతర ఏర్పాట్లపై కోఆర్డినేషన్ సమావేశం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ది. 7-4-2024 నుండి జాతర ప్రారంభమై 45 రోజులు పాటు అనగా 21-5-2024 వరకు 45 రోజులు పాటు నిర్వహించబడునని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి తలాట వెంకట సూర్యనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు . ముఖ్యంగా 6 ఆదివారాలు, 6 గురువారాలు జాతర ఏర్పాటు విషయంపై రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఏవో సుబ్రహ్మణ్యం దేవస్థానం కార్యనిర్వాణాధికారి, చైర్మన్, సంబంధిత శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెలుగులు సురేష్, ఈవో తలాటం వెంకట సూర్యనారాయణ, ఫైర్ అధికారి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమలాపురం కాంగ్రెస్‌అభ్యర్థిగా సుభాషిణి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం అయితా బత్తుల సుభాషిణిని నియమించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే సామాన్య కార్యకర్తను గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అదృష్టం కల్పించిన సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిలరెడ్డి , సిడబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమి, జిల్లా ఇన్చార్జ్ సుంకర పద్మశ్రీ, ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయి, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ కు సుభాషిణి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో మండలాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ విభాగాల రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు అమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందున సుభాషినికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్‌కు అన్నవరం దేవస్థాన పండితుల వేద ఆశీర్వచనాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జే.నివాస్ ను మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామి దేవస్థానం పండితులు సంప్రదాయ పద్ధతిలో వేద ఆశీర్వచనాలు అందించారు. ఈసందర్భంగాదేవస్థానంఈవో కె.రామచంద్ర మోహన్ కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.

# ఈనెల 4న కొవ్వూరుకు చంద్రబాబు నాయుడు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్రలో భాగంగా ఈనెల నాలుగో తేదీ గురువారం కొవ్వూరు విచ్చేస్తున్నట్లు కొవ్వూరు నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజుకు రెండు నియోజకవర్గాల్లో ప్రజాగళం యాత్రలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. నాలుగో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు హెలికాప్టర్ దిగిన తర్వాత అక్కడ నుండి బైక్ ర్యాలీగా రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం స్థానిక విజయ విహార్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలు అయిందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించి పాలించారని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని చెప్పి జగన్ నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు డీఎస్సీ అని ప్రవేశపెట్టి ఎన్నికల కోడ్ అంటూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి 30 సంవత్సరాలు వెనక్కి తీసుకు వెళ్లారని ఆరోపించారు. ఈ సభలో ఎన్డీఏ కూటమి చేపట్టే కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు వివరిస్తారని తెలిపారు. నియోజవర్గం నుండి టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కొవ్వూరు సభ అనంతరం గోపాలపురం నియోజకవర్గం లో జరగబోయే సభలో పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు, బిజెపి పట్టణ అధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు, గొర్రెల శ్రీధర్, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, దాయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.